విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 13, ఏప్రిల్ 2024

పకడ్బందీగా ఈవీఎంలు, వీవీ ప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా ఈవీఎంలు, వివిప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డిఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) మాట్లాడుతూ పకడ్బందీగా ఈవీఎంలు, వివిప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా వారు ఏప్రిల్ 12వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోపు ఈవీఎంలు, వివిప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఈవీఎంలు, వివిప్యాట్స్ ల ర్యాండమైజేషన్ కోసం సాఫ్ట్ వేర్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డిఈఓ లాగిన్ నుంచి ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ను చేపట్టామన్నారు. ముందుగా అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గ స్థానానికి సంబంధించిన ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ చేపట్టామని, అనంతరం జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ చేపట్టి పూర్తి చేశామన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ విజయ్ భాస్కర్ రెడ్డి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, వైఎస్ఆర్సిపి ప్రతినిధి ఉమాపతి, టిడిపి ప్రతినిధి చెరుకుతోట పవన్ కుమార్, బీఎస్పీ ప్రతినిధి అంజయ్య, కాంగ్రెస్ ప్రతినిధి షేక్ ఇమామ్ వలి, బిజెపి ప్రతినిధి ఈశ్వర ప్రసాద్, సిపిఐఎం ప్రతినిధి బాల రంగయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి షేక్ మసుద్ వలి, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూముల పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అనంతపురం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాత ఆర్డీఓ ఆఫీస్ లో ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగు రూంలను పరిశీలించారు. అదేవిధంగా శింగనమల, అనంతపురం అర్బన్, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎంలు భద్రపరచనున్న స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, జూనియర్ కళాశాల మరియు ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలలను విజిట్ చేశారు. మెయిన్ స్ట్రాంగు రూం నుండీ ఈవిఎంలను తరలించాక ఎలాంటి భద్రత కల్పించాలి, సదరు స్ట్రాంగు రూంలకు ఎగ్జిట్, ఎంట్రెన్స్ పాయింట్లు ఎక్కడ పెడితే బాగుంటుంది, నిరంతరం బందోబస్తు చేపట్టే గార్డు పాయింట్ సీసీ కెమేరాలు, తదితర విషయాలపై సమీక్షించారు. జిల్లా ఎస్పీతో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్ లక్ష్మినారాయణరెడ్డి, అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి, త్రీటౌన్ ఎస్సై గోపాలుడు వెళ్లారు.

కంకి కొడవలి గుర్తుకు ఓటేయండి : సీపీఐ అభ్యర్థి సి.జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: సీపీఐ, సీపీఐ(ఎం), కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఇండియా కూటమి అనంతపురం అర్బన్ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేయుచున్న సి.జాఫర్ కంకికొడవలి గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముస్లిం సోదరులను సీపీఐ అభ్యర్థి సి.జాఫర్ కోరారు. శుక్రవారం స్థానిక జంగాలపల్లి మసీదు వద్ద అభ్యర్థి జాఫర్‌తో పాటు ప్రచారం నిర్వహిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జాన్సన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రాజేష్ గౌడ్, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-రాప్తాడు: ఏపీ ప్రభుత్వం శుక్రవారం ఉదయం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాప్తాడు మండలం కేంద్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారని ప్రిన్సిపాళ్ళు ముత్యాలమ్మ, పద్మజాదేవి తెలిపారు. మోడల్ స్కూల్ కాలేజీలో రెండో ఏడాది 26 మంది పాస్ కాగా 67శాతం, మొదటి ఏడాది 22 మంది పాసై 43శాతం ఫలితాలు వచ్చాయన్నారు. మోడల్ స్కూల్లో బైపీసీలో 946, ఎంపీసీలో పుష్పిత 936 సాయిదీప 933, మొదటి ఏడాదిలో హర్షిత 41 ప్రత్యూష 423, మేఘన 417, హరిణి 459 మార్కులు సాధించారన్నారు. కేజీబీవీలో 31 మంది ద్వితీయ సంవత్సరం 22 మంది పాసై 71 శాతం సాధించారు. ఎం.మైత్రి 952, బి సునీతమ్మ 929, టి.రమ్య 923 మార్కులతో టాపర్లుగా నిలిచారు. మొదటి ఏడాది 30 మంది పాసై 77శాతం ఫలితాలు, బి.ప్రమీలరాణి 402, జి.భార్గవి 394, యామిని 382 మార్కులతో టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ తెలిపారు.

రూ. 2.65 లక్షల నగదును సీజ్ చేసిన పోలీసులు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం టూటౌన్ సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఎస్ ఐ రుసింద్ర బాబు, పోలీసు సిబ్బంది స్థానిక నాయక్ నగర్ రైల్వే గేటు సమీపంలో ఈరోజు వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో అనంతపురానికి చెందిన పి రామాంజినేయులు ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. 2.65 లక్షల నగదు తీసుకెళ్తున్నాడు. టూటౌన్ పోలీసులతో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం రాఘవేంద్ర ఏఈఈడబ్ల్యూఆర్ డిపార్ట్మెంట్, శివ పీసీ అలాగే వీడియో సర్వేలెన్స్ టీం బృందాలు తనిఖీలు చేపట్టి రూ. 2.65 లక్షల నగదు సీజ్ చేసి, అనంతపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు.

వంటగ్యాస్ లీకేజీ.. విద్యార్థినికి గాయాలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని ఉంతకల్లు గ్రామంలో వంటగ్యాస్ లీకేజీతో ఓ విద్యార్థినికి గాయాలైన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు హేమంత్ రెడ్డి ఇంటి బయట వరండాలో స్టవ్ కింద పెట్టి వంట చేస్తుండగా పైపు నుండి గ్యాస్ లీకేజ్ అయ్యి మంటలు వచ్చాయి. అక్కడే ఉన్న మేఘన అనే విద్యార్థినికి స్వల్ప గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో స్థానికులు వెంటనే మంటలను ఆర్పేశారు. స్వల్ప గాయాలతో బయటపడ్డ మేఘనను స్థానిక ఆసుపత్రి లోని చికిత్స అందించారు ప్రమాదం తృటిలో తప్పిందని స్థానికులు అన్నారు.

అనంత మెడికోలకు ద్వితీయ బహుమతి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : జాతీయ సామాజిక వైద్యశాస్త్ర విభాగపు శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య విద్యార్థులకు నిర్వహించే క్విజ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ద్వితీయ స్థానాన్ని ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురం పొందడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. ఈ పోటీలలో 6000 రూపాయల బహుమతిని పొందిన డాక్టర్ హర్షిత, డాక్టర్ నవీన్, డాక్టర్ మౌనికలను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు అభినందించారు. అనంత వైద్య కళాశాలలో నిర్వహించిన పోటీలలో కళాశాల ప్రథమ స్థానాన్నిమరియు ప్రైజ్ మనీ మెడల్ ప్రథమ స్థానాన్ని కూడా గీతా సాహితి సాధించారు. వీరందరినీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు, సామాజిక వైద్యశాస్త్ర ప్రధాన విభాగాధిపతి డాక్టర్ తెలుగు మధుసూదన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నిహారిక, డాక్టర్ సుష్మ, డాక్టర్ గీతాంజలి, డాక్టర్ శ్రీనివాస్, తదితరులు అభినందించారు.

పలు గృహప్రవేశాలకు హాజరైన మాజీ ఎంపీపీ

విశాలాంధ్ర-యాడికి: మాజీ ఎంపీపీ వేలురు రంగయ్య శుక్రవారం పలు గృహప్రవేశాలకు హాజరయ్యారు. శుక్రవారం మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య యాడికి మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామానికి చెందిన రంగారెడ్డి నూతన గృహప్రవేశానికి, యాడికి పట్టణం లోనీ తెల్లాకుల సూరి నూతన గృహప్రవేశాలకు హాజరై శుభా కాంక్షలు తెలియజే శారు . ఈ కార్యక్రమాలలో గంగరాజు, ఆటో రాజా, రామాంజ నేయులు, హరి, రాఘవ, సూరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ లోడింగ్, అన్లోడింగ్ పనులు చేస్తేనే అభివృద్ధి

విశాలాంధ్ర-రాయదుర్గం: డి. హీరే హాల్ మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో మైనింగ్లోడింగ్, అన్లోడింగ్ పనులు చేస్తేనే అభివృద్ధి అని ప్రజలకు గ్రహించాలని స్టీల్ ప్లాంట్ సాధన కమిటి వ్యవ స్థాపక అధ్యక్షులు బిఎం.నాదల్ పేర్కొన్నారు. శుక్రవారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. సోమలపురం గ్రామానికి 1000 మీటర్ల దూరంలో ఉన్న రైల్వే స్టేషన్ నందు మైనింగ్ లోడింగ్ అన్లోడింగ్ పనులు సంవత్సరాలకు కొద్ది జరుగుతున్నాయని, ఈ పనులు జరగడం వలన జీవన ఉపాధి గల కార్మికులు, డ్రైవర్లు, టిప్పర్ యజమానులు, ఉపాధి, రైల్వే శాఖకు, ప్రభుత్వానికి, మండలానికి అభివృద్ధి జరుగుతుందన్నారు. వీటి ఆపే ప్రయత్నం చేయకూడదని ఆయన తెలియజేశారు. దుమ్ము, ధూళి వలన విద్యార్థులకు, ప్రజలకు, రైతులకు వెదజల్లకుండా పలు చర్యలు తీసుకోవాలని మైనింగ్ అన్లోడింగ్ అధికారులకు తెలియపరిచారు. పలు రైతులకు వారి భూములకు పంటలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటే మంచిదని ఆయన తెలియపరిచారు.

మద్యపాన నిషేధమా.. మాఫియానా..

విశాలాంధ్ర-రాప్తాడు: దశల వారీగా మద్యపాన నిషేధం చేస్తామని అధికారంలోకి వచ్చిన జగన్ ఆ మద్యాన్నే ఆదాయ వనరుగా మార్చుకున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజమెత్తారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కోసం మద్యపాన నిషేధం చేస్తామని ఆరోజు చెబితే మహిళలు నమ్మి ఓట్లు వేశారన్నారు. అయితే అధికారంలోకి వచ్చాక.. ప్రభుత్వమే మద్యం అమ్మేలా చర్యలు చేపట్టారన్నారు. 2021లో నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వేలో ఏపీలో దాదాపు 31.4శాతం మంది మద్యం సేవిస్తున్నారని స్పష్టం అయ్యిందన్నారు. ఐదేళ్లలో మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిందే కానీ తగ్గిన ధాఖలాలు లేవన్నారు. మద్యం మాఫియా ద్వారా జె గ్యాంగ్ లక్ష కోట్లను అప్పనంగా కొట్టేసిందని ఆరోపించారు. మద్యం బ్లాక్ మార్కెట్ అమ్మకాల డబ్బు అంతా తాడేపల్లి ప్యాలెస్ కు తరలిపోయిందన్నారు. పైగా మద్యం అమ్మకాల మీద వచ్చే ఆదాయాన్ని కూడా జగన్ రెడ్డి మరో ఇరవై ఏళ్లకు తాకట్టు పెట్టాడని విమర్శించారు. జగన్ రెడ్డి జే బ్రాండ్ కారణంగా జంగారెడ్డి గూడెంలో 25 మంది మరణించారని.. రాష్ట్రంలో లక్షలాది మంది అనారోగ్యం పాలయ్యారన్నారు. దీనికి సమాధానం చెప్పాల్సింది జగన్ రెడ్డేనన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక, ఈ మద్యం లెక్కలు తేలుస్తామని ఆమె స్పష్టం చేశారు.

మీటర్లు బిగిస్తున్న అధికారులను అడ్డుకుంటున్న రైతులు

విశాలాంధ్ర-ఉరవకొండ: వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తున్న అధికారులపై రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఉరవకొండ నియోజకవర్గం ఛాయాపురం గ్రామంలో శుక్రవారం రైతుల వ్యవసాయ మోటార్లకు అధికారులు మీటర్లు బిగిస్తుండడంతో విషయం తెలుసుకున్న రైతులు అక్కడికి చేరుకొని అధికారులతో వాగ్వాదానికి దిగారు. విద్యుత్ అధికారులు దొంగల్లాగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం దారుణమన్నారు. సకాలంలో వర్షాలు పడక, ప్రాజెక్టుల్లో నీళ్లు లేక రైతులు ఇబ్బంది పడుతున్న సమయంలో మీటర్లు బిగించి రైతుల నడ్డి విరుస్తున్నారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్తు అందిస్తే ఆయన కుమారుడు సీఎం జగన్ ప్రభుత్వం మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకు ఉరి బిగించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. వెంటనే వ్యవసాయ మోటార్లకు బిగించిన మీటర్లను తొలగించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించడంతో అధికారులు బిగించిన మీటర్లను తొలగించి వెళ్ళిపోయారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

మోటార్లకు మీటర్లు బిగించడం దుర్మార్గం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం చాయపురం గ్రామంలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడం రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయమని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కురుగుంట మనోహర్ పేర్కొన్నారు, శుక్రవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు వారి శ్రేయస్సు కోసం ఏమి చేయకపోగా రైతులకు తీవ్ర ఆర్థిక భారాన్ని మోపే విధంగా చర్యలు చేపట్టడం బాధాకరమన్నారు,ప్రభుత్వాలు రైతులకు మంచి చేయాలి తప్ప రైతులకు అన్యాయం చేసే చర్యలు తీసుకోవడం సరైంది కాదన్నారు, రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ ఎత్తివేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇప్పటికే అనేకసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాన్ని వేసిందన్నారు. తీవ్రమైన కరువు కాటకాలు, ప్రాజెక్టులోనూ బోర్లలోను నీరు లేకపోవడం మరోవైపు ఆరో కోరగా పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు సతమతమవుతుంటే రైతులు మెడలకు ఉరి బిగించే విధంగా ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అనాలోచిత నిర్ణయాలు విరమించుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కలిసి వచ్చే రాజకీయా పార్టీలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

జగన్‌ను సింగల్ డిజిట్‌కే పరిమితం చేద్దాం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఆంధ్రప్రదేశ్ ను గడిచిన ఐదు సంవత్సరాలుగా అన్ని రంగాల్లో వెనక్కి నెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,, ఆయన పార్టీని వచ్చే ఎన్నికల్లో సింగల్ డిజిట్ కే పరిమితం చేద్దామని కళ్యాణదుర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం కళ్యాణదుర్గంలోని ప్రజా వేదిక ఆవరణంలో కురుబ కులస్తులతో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూ పురం, అనంత పురం పార్లమెంట్ అభ్యర్థులు బికే పార్థ సారథి, అంబికా లక్ష్మీ నారాయణ, కురువ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ దుర్గం నియోజకవర్గం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఎక్కువ శాతం ఉన్నారని వారందరి సహాయ సహకారాలతో రానున్న రోజుల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడతానన్నారు.. రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి 150 స్థానాలకు పైగా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్‌ను సారి సింగల్ డిజిట్ కూడా దక్కదన్నారు. కళ్యాణ దుర్గం నియోజకవర్గంలో తాగునీరు, సాగునీరు, ఉపాధి అవకాశాలు మెరుగ్గా చేస్తామన్నారు. రాజధాని నిర్మాణం, పోలవరం పూర్తి కావడానికి అనుభవజ్ఞుడైన చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. భూకబ్జా, మైనింగ్ , ఇసుక మాఫియా గుండాయిజం పోవాలంటే ఎన్డీఏ ప్రభుత్వం రావాలన్నారు. ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 16 వేల కోట్ల లోటు బడ్జెట్ తో 123 సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన చంద్రబాబు నాయుడును తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 15 లక్షల కోట్లు అప్పులు చేసిన జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపిస్తే రాష్ట్రం సంక్షోభంలోకి వెళుతుందన్నారు. కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు బోరంపల్లి ఆంజనేయులు, శివన్న, డికె రామాంజనేయులు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

మద్యపాన నిషేధంపై టీడీపీ అభ్యర్థి సూటి ప్రశ్న

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఎన్నికలకు ముందు మద్యపాన నిషేదం చేస్తామని ఇచ్చిన హామీ ఏమైంది జగన్ రెడ్డి అంటూ అనంతపురం అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ప్రశ్నించారు. తన క్యారాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ హామీలన్నీ 99శాతం పూర్తి చేశామని చెప్పుకునే జగన్ మద్యపాన నిషేధం గురించి ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. మద్యాన్ని నిషేధించకపోగా దానినే ఆదాయ వనరుగా మార్చుకున్నారన్నారు. ఐదేళ్లలో ఒక్క మద్యం రూపంలోనే లక్ష కోట్లు దోపిడీ చేశారని విమర్శించారు. పైగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా తన సొంత బ్రాండ్లను తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాని వలన ఇప్పటికే రాష్ట్రంలో లక్షలాది మంది అనారోగ్యం పాలయ్యారని.. కొందరు చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. జగన్ రెడ్డి ఈ ఐదేళ్లలో సాధించిన ప్రగతి ఏదైనా ఉందంటే.. అది మద్యంలో ఆదాయాన్ని తీసుకోవడమేనని ఎద్దేవా చేశారు. అక్రమంగా సొంత బ్రాండ్ల ద్వారా సంపాదించిన డబ్బును ఎన్నికల్లో ఖర్చు పెట్టి గెలుద్దామని కలలు కంటున్నారని దగ్గుపాటి అన్నారు.

ఎండలు, వడగాలుల సమయంలో జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఎండతీవ్రత, వడగాలుల సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఒక ప్రకటనలో సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ఎండతీవ్రత, వడగాలుల సమయంలో చేయవలసినవి, చేయకూడనివి తెలియజేశారని, సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. తీవ్రమైన ఎండలో బయటకు వెళ్ళినప్పుడు తల తిరుగుట, వాంతులు, ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వడదెబ్బగా గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాన్నారు. తలపై టోపీ పెట్టుకోవాలి లేదా రుమాలు కట్టుకోవాలని, తెలుపు రంగు కాటన్ వస్త్రాలను ధరించాలి. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరుగానీ, నిమ్మరసంగానీ, కొబ్బరినీరుగానీ తాగాలన్నారు. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రానిచో శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించవలెనన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్, ఓఆర్ఎస్ కలిగిన నీటిని త్రాగవచ్చునని తెలిపారు. బాలింతలు, చిన్నపిల్లలు, వయోవృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగరాదన్నారు. మధ్యాహ్నం తర్వాత (ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యకాలంలో) బయట ఎక్కువ శారీరక శ్రమతో కూడిన పనిని చేయరాదు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే తేనే వంటి తీపి పదార్థములు తీసుకోకూడదన్నారు. సూర్యకిరణాలకు వడగాలికి గురికాకూడదు, ఎండలో గొడుగు లేకుండా తిరగరాదని, శీతల పానీయములు తీసుకుంటే అనారోగ్యానికి గురికాబడతారు. వాటిని తీసుకోరాదన్నారు.

సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ స్టేషన్లు తనిఖీ

విశాలాంధ్ర-యాడికి: జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, సిఐ నాగార్జునరెడ్డి శుక్రవారం యాడికి మండలంలోని పలు సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ స్టేషన్లు, పికెట్లను తనిఖీ చేశారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లయిన యాడికి, కోనుప్పలపాడు, గుడిపాడు, నిట్టూరు, వేములపాడు, వెంకన్నపల్లి, రాయలచెరువు, చందన గ్రామాలలో పర్యటించారు. గ్రామాల్లో ఉన్న తాజా పరిస్థితులను సమీక్షించారు. ఎలాంటి అల్లర్లు, గొడవలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సి.ఐ కు సూచించారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి అక్కడున్న సౌకర్యాలు పరిశీలించారు. వెంకన్న పల్లి, కోన ఉప్పలపాడు గ్రామంలో పోలీస్ పికెట్లను విసిట్ చేశారు. గ్రామాల్లో నిత్యం అప్రమత్తంగా ఉంటూ తాజా సమాచారాని సేకరించాలన్నారు. ఏవైనా ఘటనలు తలెత్తకుండా ముందస్తుగా అడ్డుకట్ట వేయవచ్చన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని ముద్దలాపురం గ్రామ కాపరస్తుడైన దొమ్మర రామప్ప(60) గుండెనొప్పి రావడముతో ముద్దలాపురం గ్రామం నుండి శుక్రవారం కూడేరు మండల కేంద్రమునకు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం వచ్చినట్లు కుమారుడు ఆంజనేయులు తెలియజేశారు, కానీ గుండెనొప్పి ఎక్కువ కావడంతో అనంతపురంనకు మెరుగైన వైద్యం కోసం మృతుని కుమారుడు ఆంజనేయులు బైకులో తీసుకువెళ్లగా, కూడేరు అనంత వెంకట్రామిరెడ్డి కాలనీ సమీపంలోని గుండె నొప్పి ఎక్కువ కావడంతో అక్కడకక్కడే మృతి చెదినట్లు మృతుని కుమారుడు ఆంజనేయులు విలేకరులకు తెలియజేశారు. ఇంతకు మునుపు ఇలాగే నొప్పి అప్పుడప్పుడు రావడం జరిగిందని, ఉన్నట్టుండి తండ్రి మృతి చెందడంతో కుమారుడు కన్నీరు మున్నీరుతో విలవిలలాడాడు.

టీడీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: వచ్చినలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని మాజీ మంత్రి పరిటాల సునీత కోరారు శుక్రవారం సాయంత్రం ఆత్మకూరు మండలం సింగంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గానికి చేసింది శూన్యం అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం జగన్ పోచేత్తో సంక్షేమ పథకాలు ఇచ్చి మరో చేత్తో పన్నుల రూపంలో దోచేస్తున్నాడని విమర్శించారు. మండల ఇన్చార్జి ధర్మవరపు బాలాజీ కన్వీనర్ బోయ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఏవైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకురండి..

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఎన్నికల వేళ ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆత్మకూరు మండలం పంపనూరులో శుక్రవారం కేంద్ర సాయుధ బలగాలచే నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ లో ఎస్పీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్పీ ప్రజలతో మాట్లాడారు. స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలే మా లక్ష్యమన్నారు. నిర్భయంగా ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరించాలని కోరారు. గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు సీఐ నరేంద్రరెడ్డి, ఎస్సై మునీర్ అహ్మద్, కేంద్ర సాయుధ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నలుగురు వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-పామిడి: మండలంలో పరిధిలోనీ కండ్లపల్లి పంచాయతీ లోని సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న 4 మంది గ్రామ వలంటీర్లు శుక్రవారం స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీనివాసరావు కు రాజీనామా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గుంతకల్లు నియోజకవర్గం ప్రజలు అందరూ ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వల్ల వలంటీర్ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు మండల వ్యాప్తంగా ఉన్న వలంటీర్ అందరూ రాజీనామా చేస్తారు అని తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఇంటర్ మొదటి,ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ మమత, వృత్తి విద్య కోర్సు అధ్యాపకులు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తమ కాలేజీలో చదువుతున్న మొదటి సంవత్సరంలో ఉప్పర హర్షవర్ధన్ 450 మార్కులు, మొదటి సంవత్సరం వృత్తి విద్య కోర్సు సిరికల్చర్‌లో ఎస్ అంజలి 481 మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో పీజా 446 మార్కులు, లలిత 442 మార్కులు, బైపిసి గ్రూపులో మహిమ 372 మార్కులు సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరం సిద్దేశ్వర సీఈసి 916 మార్పులతోనూ, హెచ్ఇసిలో అనిల్ కుమార్ 916 మార్కులు, ఒకే షనల్ సిరికల్చర్ లో డి వన్నూరుబి 899 మార్కులు, ఎస్ రజిత ఎంపీసీ 901 మార్కులతో భవాని 853 మార్కులతో మంచి ఉత్తీర్ణ తను సాధించారని తెలిపారు. మొదటి సంవత్సర 51 మంది ఉత్తీర్ణత సాధించారని, రెండో సంవత్సరం 53 మంచి విద్యార్థులు ఉత్తీర్ణతులు అయ్యారని. బాలికలలో మొదటి సంవత్సరం 59 మంది ఉత్తీర్ణతలు అయ్యారని, ద్వితీయ సంవత్సరంలో 55 మంది ఉత్తీర్ణతను సాధించారని తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఓటుతో ఇంటికి సాగనంపుదాం

- వైసీపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: వైసీపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఓటుతో ఇంటికి సాగనంపుదామని రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతపురం జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, గంగుల భానుమతితో కలిసి శుక్రవారం చెన్నేకొత్తపల్లి వెల్దుర్తి, అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఎలాంటి లబ్ది చేకూరలేదని వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన ఐదేళ్లలో సీఎం జగన్ అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలను రూపొందించారన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతకు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు మంచి చేసే ఆలోచన ఏనాడు లేదన్నారు. పరిటాల సునీతకు ప్రజలకు చెప్పడానికి ఏమీ లేక తమ కుటుంబం పై లేనిపోని ఆరోపణలు చేస్తూ ఓటడిగేందుకు వస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. పథకాలు కొనసాగాలంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రతి గ్రామంలోనూ నీరాజనాలు, గజమాలలతో స్వాగతం పలికారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి హిందూపురం ఎంపీగా బోయ శాంతమ్మను, రాప్తాడు ఎమ్మెల్యే గా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పిటిసిలు మెట్టు గోవిందరెడ్డి జూటూరు చంద్ర, ఎంపీపీలు మజ్జిగ అంజలి, గుజ్జల వరలక్ష్మి, కన్వీనర్లు గోవిందా ఒడ్డి, రాధమ్మ, నర్సిరెడ్డి, ఉప్పరపల్లి సర్పంచు సావిత్రిశ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను చంపిన పార్టీకి ఎలా ఓట్లేస్తారు..

విశాలాంధ్ర-పామిడి: దళితులను చంపిన వారి పార్టీకి ఓటు ఎలా వేస్తారు, మాదిగలను అని విధాలుగా దెబ్బతీసేందుకు కుట్రలు చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాలు సునీత అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవనం నందు పాత్రికేయుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వై కే విశ్వనాథ్ మాట్లాడారు తెలుగుదేశం పార్టీ హయాంలోనే 27 సంక్షేమ పథకాలు మాదిగలకు అందించారు కానీ ఈ ప్రభుత్వంలో మాదిగల మోసం చేసిన ప్రభుత్వానికి ఎలా ఓట్లు వేస్తారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో హరిగోపాల్, కదిరెప్ప, సి నరసింహులు, దాస్, మధు, నలప్ప, కుమార్, శివా, వెంకటేష్, నాగభూషం తదితరులు పాల్గొన్నారు..

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 13, ఏప్రిల్ 2024

అత్యధిక మార్కులు సాధించిన కస్తూర్బా గాంధీ విద్యార్థులు

విశాలాంధ్ర-గోరంట్ల: ఇంటర్ విద్యాశాఖ మండలి శుక్రవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో గోరంట్ల మండలంలోని ఖాజాపురం వద్ద గల కస్తూరిబా గిరిజన గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ శిరీష తెలిపారు, ఈ సందర్భంగా ఇంటర్ మొదటి సంవత్సరం లో 28 మంది విద్యార్థులకు గాను 23 మంది విద్యార్థులు 85% ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు, అలాగే రెండవ సంవత్సరం 21 మంది విద్యార్థులకు గాను 20 మంది విద్యార్థులు 97% ఉత్తీర్ణత సాధించారని ఇంటర్ రెండవ సంవత్సరంలో 864 మార్కులు అత్యధికంగా సాధించి పాఠశాలకు విద్యార్థులు మంచి పేరు తీసుకువచ్చారని ఆమె అభినందించారు, ఈ సందర్భంగా పుష్ప రాణి అను విద్యార్థిని రెండవ సంవత్సరంలో 864 మార్కులు సాధించిందని, మొదటి సంవత్సరం బి మౌనిక అను విద్యార్థిని 441సాధించి మొదటి స్థానంలో నిర్మించారని అభినందించారు.

చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు : బీఎస్ మక్బూల్ అహ్మద్

విశాలాంధ్ర-తలుపుల: టీడీపీ అధినేత చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నారని వైసీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ విమర్శించారు. శుక్రవారం మండలం పరిధిలోని ఓబీఆర్ కొత్తపల్లి, పెన్నబడివాండ్ల పల్లి, ఓబిఆర్ తాండా, గుడార్లగొంది, ఓబుల్ రెడ్డి పల్లి, గరికపల్లి, గ్రామాలలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వలంటీర్లను కించపరచిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల్లో లబ్ధిపొందడానికి మాయమాటలు చెబుతున్నారని అన్నారు. ఐదేళ్లుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు. మేం ఎక్కడికి వెళ్లినా సాదరంగా ఆహ్వానిస్తూ తాము జగన్ వెంటే ఉన్నామని అంటున్నారు. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామని చెబుతున్నారు. గతంలో వాలంటీర్ల వ్యవ స్థను కించపరచిన చంద్రబాబు ఈ రోజు వలంటీర్లను మచ్చిక చేసుకునేందుకు ప్రలోభాలకు గురి చేస్తున్నారు. చంద్రబాబు తీరును ప్రజలంతా గమనిస్తున్నారు. 1వ తేదీన ఇంటి వద్దకే అందాల్సిన పింఛన్‌ను అడ్డుకున్న ఘనత చంద్రబాబుదని ప్రజలే అంటున్నారు. గతంలో వాలంటీర్ల అంతు చూస్తామని చెప్పిన వ్యక్తి చంద్రబాబు. ఊసర వెల్లి మార్చలేని రంగులను చంద్రబాబు మారుస్తు న్నారు. గతంలో మోదీని విమర్శించిన చంద్రబాబు ఈ రోజు మోడీ కాళ్లు పట్టుకున్నాడు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఏకపక్షంగా వైసీపీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానాల్లో వైసీపీ విజయం సాధిస్తాం అని తెలిపారు. 2019లో అధికారం కోల్పోయాక చంద్ర బాబు పూర్తిగా ప్రజలకు దూరంగా ఉన్నారు. ఈ రోజు ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని అవాకులు చవాకులు పేలుతున్నారు. చంద్ర బాబుకు, మిత్రపక్షాల కు ఇవే చివరి ఎన్నికలు. గతంలో టీడీపీకి వచ్చిన సీట్లు కూడా ఈసారి రావు అని కదిరి వైఎస్ఆర్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి స్పష్టం చేశారు. నియోజక వర్గ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ భాషా, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, సేవాదళ్ జోనల్ ఇంచార్జి డీకే బాబు, ఎంపీపీ రఫీ నాయక్, జడ్పీటీసీ గిరిధర్ రెడ్డి, కన్వీనర్ ఫయాజ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అనుచరులతో టీడీపీలో చేరనున్న రామ్, లక్ష్మణులు

విశాలాంధ్ర - పుట్టపర్తి : మున్సిపాలిటీ పరిధిలో ప్రజల్లో మంచి పట్టు ఉన్న రామ, లక్ష్మణులు శనివారం టిడిపి పార్టీలో చేరనున్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వంలో పుట్టపర్తి అభివృద్ధి ఏమాత్రం జరగలేదని, దీంతో మనస్థాపం చెంది వారు ప్రజల కోసం టిడిపిలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తన అనుచరులు, అభిమానులతో చేరుతున్నట్లు వారు వెల్లడించారు. ఉదయం 10 గంటలకు పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల్లో బైక్ ర్యాలీ ఆటోల ర్యాలీ ఉంటుందన్నారు. 11 గంటలకు హనుమాన్ సర్కిల్‌లో బహిరంగ సభ ఉంటుందన్నారు. టిడిపి శ్రేణులు అభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ బాలుర కళాశాల

విశాలాంధ్ర-ధర్మవరం: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో బైపిసి గ్రూపులో జి. పవన్ కుమార్ 954 మార్కులు సాధించగా, ఎంపీసీ నందు ఎం. లక్ష్మి కుమార్ 947 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు.

ప్రభంజనం సృష్టించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినీలు ఇంటర్ ద్వితీయ సంవత్సరములో ఉత్తమ మార్కులను కైవసం చేసుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్. అనూష ఎంపీసీ గ్రూపులో 977, చంద్రిక రాణి 967, అక్షయ 963, బైపీసీ గ్రూపులో నజీన్ 974, మేఘ వర్షిని 964 మార్కులు, ద్వితీయ ఎమ్మెల్సీ విభాగంలో ఎస్. శంషాద్ బేగం 934 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు బోధనేతర సిబ్బంది ప్రతిభ కనపరిచిన విద్యార్థినిలకు అభినందనలు తెలియజేశారు.

ఫెయిల్ అయినందుకు ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-ధర్మవరం: రెవెన్యూ డివిజన్ పరిధిలోని చెన్నె కొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామానికి చెందిన చైతన్య, ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన మానస అను ఇద్దరు విద్యార్థినీలు తమ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో వారు ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురై సూపర్ వాచ్మెన్ అను ద్రావకాన్ని సేవించి ఆత్మహత్యా ప్రయత్నం చేయగా, కుటుంబ సభ్యులు గమనించి ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులు పట్టణంలోని సీతారామయ్య జూనియర్ కళాశాలలో చైతన్య సీఈసీ, రెండో సంవత్సరం మానస బైపిసి రెండవ సంవత్సరం చదువుతున్నారు.

ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు గ్రామ ప్రజలు తప్పక పాటించాలని డాక్టర్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని దర్శనమల పీహెచ్సీ రావులచెరువు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్ చెకప్ లు, గర్భవతులు బాలింతర్లకు నెలవారి చెకప్ లు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. మంచానికి పరిమితమైన రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. అంగన్వాడి 4డి స్క్రీనింగ్, సాధారణ జబ్బులకు చూసే వారికి కూడా ఉచిత మందులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బ్రహ్మానందరెడ్డి, ఏఎన్ఎం రేణుక, ఎమ్మెల్ హెచ్ పి. పరిమళ, ఆశా కార్యకర్తలు సావిత్రమ్మ, సరస్వతీ, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

భర్త, అత్తమామలపై కేసు నమోదు

విశాలాంధ్ర-గోరంట్ల: అదనపు కట్నం కేసులో భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త మరియు అత్తమామలపై కేసు నమోదు చేసినట్లు సీఐ సుబ్బరాయుడు తెలిపారు. మండలంలోని వానవోలు గ్రామానికి చెందిన బోయ మంజుల తో అదే గ్రామానికి చెందిన నరసింహమూర్తితో గత ఐదేళ్ల క్రితం వివాహమైంది. మంజులకు పిల్లలు పుట్టలేదని అదరపు కట్నంగా రూ.5 లక్షలు నగదు పుట్టింటి నుండి తీసుకురావాలని తరచూ వేధిస్తుండడంతో భర్త అత్తమామల వేధింపులు భరించలేక బోయ మంజుల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో మంజుల ఫిర్యాదు మేరకు భర్త నరసింహమూర్తి, అత్తమామలు అంజనమ్మ, లక్ష్మీనరసప్పపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు..

విశాలాంధ్ర-పుట్టపర్తి: అనారోగ్యంతో మృతి చెందిన సత్యసాయి జిల్లా ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ చంద్ర నాయక్ (ఏఆర్ హెచ్ సి 77) మృతదేహానికి శుక్రవారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. తలుపుల మండలం గొల్లపల్లి తాండ గ్రామానికి చెందిన ఇతను 1991 సంవత్సరంలో ఏపీ ఎస్పీ కానిస్టేబుల్‌గా పోలీస్ వి భాగంలో చేరారు. ఏపీ ఎస్పీ కానిస్టేబుల్ నుండి, ఏఆర్ కానిస్టేబుల్‌గా పోలీసు విభాగంలో చేరారు. శ్రీ సత్యసాయి జిల్లా కార్యాలయంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ గురువారం సాయంత్రం అనంతపురంలోని కిమ్స్ సవేరా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. భార్య శాంతమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, సూర్య కుమార్, తేజ్ పాల్, మృతుని బంధువులు, బ్యాచిమేట్స్ పాల్గొన్నారు.

బాల్య వివాహన్ని అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని హెూసగుడ్డం గ్రామంలో బాలిక(14) అ బాలిక వివాహాన్ని తల్లిదండ్రులు నిర్ణయించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని ఆ వివాహాన్ని అడ్డుకున్నారు. జమీదార్ నారాయణ మాట్లాడుతూ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో బాల్య వివాహం జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గ్రామానికి రావడం జరిగిందన్నారు. బాలిక తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు.

గుడిబండ మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కెఎన్ పల్లి గ్రామంలో మొదలైన ఎన్నికల ప్రచారంలో డప్పు కళాకారులతో నృత్యం చేస్తూ సి డబ్ల్యూ సి సభ్యులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ కు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో మోరబాగల్ వైసీపీ ఎంపీటీసీ రాజన్న, బల్లెకట్ట తెలుగుదేశం సీనియర్ నాయకుడు ఈరన్న, గొల్లపల్లి నుండి 50 మంది చిగతుర్పి 15 మంది తాళ్లకెర 30 మంది తిమ్మలాపురం ఎస్సీ కాలనీ నుండి 20 మంది వీరజ్జనపల్లి 10 మంది నాచేపల్లి ఆచార్యపాళ్యం, హుస్సేన్ పురం, గణే మోరబాగల్ గ్రామాల నుండి మండలంలో మొత్తం వందల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ, టీడీపీల నాయకులు మాట్లాడుతూ మడకశిర ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే ఏకైక నాయకులు గల్లి నుండి ఢిల్లీ వరకు మడకశిర పేరును చాటి చెప్పిన వ్యక్తి నీలకంఠాపురం రఘువీరారెడ్డి, కరికెర సుధాకర్ ఇద్దరు కృష్ణార్జున మాదిరిగా భవిష్యత్ తరాలకు మంచి చేస్తారని నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూదిపల్లి నాగభూషణ్, జయరామిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎల్కే నరసింహప్ప, లక్ష్మీకాంత్,మాజీ ఎంపీటీసీ నరసయ్య, భోజే గౌడ్, హనుమంతరాయప్ప, రామలింగ, కృష్ణప్ప, రంగస్వామి కరుణాకర్, బసవరాజు, గురుస్వామి, రాజశేఖర్, ఈరన్న, జిఎల్ఎం మంజునాథ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జోరుగా వైసీపీ ఎన్నికల ప్రచారం..

విశాలాంధ్ర-చిలుమత్తూరు: మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది వైసీపీ నాయకులు కలిసికట్టుగా మండల కేంద్రంలో బీసీ కాలనీలో ఎంపీపీ పురుషోత్తం రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ప్రతి ఇంటికి వెళ్తూ సంక్షేమ పథకాలు వివరించారు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకే వేయాలని అప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వారు అన్నారు హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా దీపిక వేణు రెడ్డి ఎంపీ అభ్యర్థిగా శాంతమును వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు వీరికి ప్రతి ఒక్కరు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అవి 99 శాతం నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నారు మీకు మంచి జరిగి ఉంటే ఓటు వేయండి అని అడుగుతున్నారు మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇస్తే మంచి మరింత జరుగుతుందన్నారు మాజీ కన్వీనర్ ప్రభాకర్ కోట మీద సురేష్ కుమార్ రెడ్డి అమర్నాథ్ రెడ్డి అన్సర్ అహ్మద్ ఎంపిటిసి మంజునాథ్ మద్దిపే లక్ష్మీనారాయణ సదాశివరెడ్డి రంగారెడ్డి దివాకర్ రెడ్డి రవీందర్ రెడ్డి గిరీష్ రెడ్డి రఘునాథ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బాబు రావాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ : టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లేడు బండ ముంపు రైతులకు పూర్తి పరిహారం అందిస్తామని, ముదిగుబ్బ మండల కేంద్రంలో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని ఆ పార్టీ హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి బి.కె పార్థసారథి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిడిపి అధికారంలోకి వస్తే జిల్లేడు బండ ముంపు రైతులకు పూర్తి పరిహారం అందిస్తామని, ముదిగుబ్బలో త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తామని, హంద్రీనీవా ద్వారా గొల్లపల్లి, మారాల రిజర్వాయర్లను పూర్తిచేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని, కియా పరిశ్రమ తెచ్చి 50 వేల ఉద్యోగాలు అందించింది చంద్రబాబేనని, టిడిపి బిజెపి జనసేన కూటమి ధర్మవరం అభ్యర్థి సత్యకుమార్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనాఉందని, టిడిపి జనసేన బిజెపి కూటమితోనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి మాజీ శాసనసభ్యుడు ఎమ్మెస్ పార్థసారథి, బిజెపినాయకులు, టిడిపి నాయకులు, జనసేననాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. ఐదుగురికి గాయాలు

విశాలాంధ్ర-గోరంట్ల: పాఠశాల నుండి ఇళ్లకు విద్యార్థులను పిలుచుకుని వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఐదు మంది విద్యార్థులు గాయపడగా విద్యార్థి తండ్రి పరిస్థితి విషమంగా మారిన సంఘటన గోరంట్ల పట్టణంలో చేటు చేసుకుంది, వారి బంధువులు తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని కదిరి రోడ్డులోని రాజారెడ్డి మిల్లు వెనుక ప్రాంతంలో కాపురం ఉంటున్న చేనేత కార్మికులు శశి భూషణ్ తన పిల్లలను మూడో తరగతి చదువుతున్న తేజస్విని యూకేజీ చదువుతున్న రాజ్ కుమార్ ను తన ద్విచక్ర వాహనంలో పాఠశాల ముగియగానే మధ్యాహ్నం ఇంటికి వెళుతుండగా మెయిన్ రోడ్డు నుండి రోడ్డు దాటుతున్న సందర్భంలో అదే పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి లిఖిత్ ఎనిమిదో తరగతి విద్యార్థి జస్వంత్ ద్విచక్ర వాహనంలో మరో విద్యార్థి ఎనిమిదో తరగతి చదువుతున్న ఈశ్వర్ రెడ్డి కుమారుడు తిప్పరాజు పల్లి గ్రామానికి చెందిన లోక్ నాథ్ రెడ్డి ని పిలుచుకొని వెళ్తుండగా వెనుక వైపు నుండి ఢీకొనడంతో 6 మంది గాయపడ్డారు, అయితే శశి భూషణ్ పరిస్థితి విషమంగా మారింది, వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం బెంగళూరుకు తరలించినట్లు వైద్యులు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ సాయి కృపా జూనియర్ కళాశాల

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీ సాయి కృప జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షా ఫలితాల్లో తమ సత్తాను చాటడం జరిగిందని కరెస్పాండెంట్ కృష్ణ తేజ, భగవంతు రెడ్డి, పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎస్. వేమంత్ 463, ఎం హేమంత్ 462, ఎస్. అయేషా 459, బి. యశ్వంత్ 458, ఎన్. నితిన్ సాయి కుమార్ రెడ్డి 458, డి.శ్వేత 407, పి. మంజునాథ్ 456, బి. వినోద్ 456, ఎస్. సర్పరాజు 451, ఎస్. లక్ష్మి 450, అదే విధంగా సిఇసి విభాగంలో జి.రవి 472, జి. వెన్నెల 468 సాధించడం జరిగిందని తెలిపారు. తదుపరి ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో కే. వికాస్ 984, ఎం. వర్షాంజలి 981, ఎస్. అస్రాఫ్ వలి 979, ఈ. అరుణ కుమారి 976, ఎస్. కృష్ణ కౌశిక్ 974, బి. పుష్ప 972, లాస్య శ్రీ 972, టీ. లిఖిత 971, డి.తేజేశ్వర్ 970, ఏ. శిరీష 966, వి. అభిరామ్ 964, అదేవిధంగా సిఇసి విభాగంలో పి. సంతోష్ కుమార్ 950 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ కూడా కరెస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో 76 శాతం నమోదు

విశాలాంధ్ర-ధర్మవరం: ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలలో శ్రీ సత్యసాయి జిల్లా 76 శాతం తో ఉత్తీర్ణులు కావడం జరిగిందని డిఐఈఓ రఘునాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తము విద్యార్థులు 7,447 మంది హాజరు కాగా అందులో 5,653 మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రథమ సంవత్సరములో మొత్తం 9,878 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 5,769 మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. ఈ మార్కులతో సంతృప్తి చెందని విద్యార్థులు బోర్డు రీవాల్యుయేషన్కు అవకాశం కల్పించడం జరిగిందని, అదేవిధంగా సప్లమెంటరీ పరీక్షలు మే చివరి వారంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఈనెల 18 నుండి 24వ తేదీ వరకు పరీక్ష ఫీజులను చెల్లించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడకండి: శ్రీ సత్య సాయి జిల్లాలో వివిధ గ్రూపులలో ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడరాదని, ఆత్మహత్యా ప్రయత్నాలు చేయరాదని, ఫెయిల్ అయినవారు తొలిమెట్టుగా భావించి కష్టపడి మే నెలలో జరిగే పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని, తద్వారా భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. పరీక్షల్లో ఫెయిల్ అయినాము అని విద్యార్థులు బాధపడకుండా తమకున్న భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ గ్రూపు-1,2 లలో ఉద్యోగాలు సాధించిన వారు ఎంతోమంది ఉన్నారని వారు తెలిపారు.

నాటు సారా తయారీ బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలములో గల గరుగుతాండా గ్రామములో నాటు సారాయి తయారీ సావరాలపైన అడిషనల్ సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పుట్టపర్తి వారి ఆదేశాల మేరకు దాడులు చేయడం జరిగిందని, ఇందులో నాటు సారాయి తయారీకి పనికి వచ్చు సుమారు 870 లీటర్ల బెల్లం పూటను ధ్వంసం చేయడం జరిగిందని సేబ్ ఇన్స్పెక్టర్ గురు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ పుట్టపర్తి ఇన్స్పెక్టర్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

వాహన తనిఖీలు నగదు స్వాధీనం : పట్టణంలోని ఎర్రగుంట వై జంక్షన్ వద్ద వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బెంగళూరు వస్కోట మండలం అసిగల గ్రామానికి చెందిన మోహన్ కుమార్ వద్ద రూ.2,57,000 లా నగదును తీసుకొని వెళుతుండగా ఎన్నికల నియమ నిబంధన ప్రకారం నిర్దేశించిన విలువకు మించి డబ్బులు రవాణా చేస్తుండగా మొత్తము డబ్బులను స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. పట్టణములో ఎవరైనా ఓటర్స్ కు డబ్బులు, మద్యము, వస్తువులు పంపిణీ చేయు వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జగనన్నకు మద్దతుగా నిలవండి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మాన్ని గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో పట్టణంలోని వివిధ వార్డుల నుండి 14 అండ్ 31వ వార్డుల నుండి 305 కుటుంబాలు టిడిపి నుండి వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను, అర్హత గల వారందరికీ, రాజకీయాలకు అతీతంగా, కుల మతాలకు అతీతంగా లబ్ధిని పొందించడం జరిగిందని తెలిపారు. గత చంద్రబాబు హయాములో అన్ని వర్గాల వారికి మోసమే జరిగిందని వారు దుయ్యబట్టారు. 14వ వార్డ్ కౌన్సిలర్ శివ, 31 వ వార్డులో ఇన్చార్జి తోపుదుర్తి వెంకట రాముడు, 14వ వార్డు నారాయణస్వామి, 31 వ వార్డు వెంకటరాముడు ల ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి రాష్ట్ర పరిపాలన చేయడం జరిగిందని. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి పట్ల మంచి మన్ననలు పొందడం జరిగిందని తెలిపారు. ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి పనులను నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టడం జరిగిందని తెలిపారు. కొన్ని పార్టీల వారు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ఓర్వలేకనే బురదలు చెల్లడం మానుకోవాలని తెలిపారు. వీలైతే అభివృద్ధికి తగిన సలహాలు ఇవ్వాలని వారు ఉచిత సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని తాళ్లకర పంచాయతీకి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బల్లకట్ట ఈరన్న తన అనుచరులతో సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడకల ప్రాంతాన్ని గతంలో కాంగ్రెస్ నాయకులు ఎంతో అభివృద్ధి చెందిందని, ఆ అభివృద్ధిని చూసి ఈరోజు నేను పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగరాజు, భూదిపల్లి నాగభూషణ్, మాజీ ఎంపీపీ ఎల్కే నరసింహప్ప, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలోకి వలసలు ..

విశాలాంధ్ర-పెనుకొండ : నియోజకవర్గ కేంద్రం నందు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం రొద్దం మండలం తెలుగుదేశం పార్టీ శేషాపురం యువనాయకులు అరుణ్ రెడ్డి మరియు పెద్ద మంతురు శంకర్ ఆధ్వర్యంలో బూదిపల్లి గ్రామం నుండి 30 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. వారికి కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించిన పేనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సవితమ్మ ఆమె మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ రాష్ట్రము అభివృద్ధి జరగాలంటే బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలంటే తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ముఖ్యంగా యువత ఉపాధి అవకాశాలు మెరుగుపరచుటకు దూరదృష్టి గల నాయకుడు చంద్రబాబు అని ఆయన సారథ్యంలో రాష్ట్రము అభివృద్ధి చెందుతుందని కావున అందరూ తెలుగుదేశం పార్టీకి బలపరుస్తున్నందున సంతోషంగా ఉన్నదని ఆమె తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన స్పేస్ విద్యా కుసుమాలు

విశాలాంధ్ర-కదిరి: నేడు విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో స్పేస్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు హరీష్ స్కూల్స్ విద్యాసంస్థల అడ్వైజర్ యం.యస్. ప్రశాంత్, కరస్పాండెంట్ యం.యస్. కిరణ్ తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో సి. సంతోష్ కుమార్ 470 మార్కులకుగాను 465 మార్కులు తెచ్చుకొని రాష్ట్రస్థాయి 3వ ర్యాంక్ సాధిం చారు. పి. గణేష్, హెచ్.యస్. రాఫియా ఫిర్దోస్ లు 461 మార్కులు, యం.యస్. సానియా 459, వేదాంత్ 459 మార్కులు, ఎం.ఎస్. ఫిర్దోస్ 450 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో యం. దినేష్ 440 మార్కులకు గాను 431 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచారన్నారు కౌసర్ 421, ఆలీషా 414, ఆసిఫాలకు 410 మార్కులు వచ్చాయి. సిఈసి విభాగంలో బల్కీష్, అభిషేక్ రావు 419 మార్కులు తెచ్చుకొని టౌన్ టాపర్‌గా నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో నాఫియా 978 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా కీర్తన 926, అజ్రా 925, గాయత్రిలు 923 మార్కులు, బైపిసి విభాగంలో పి. యశ్వంత్ కుమార్ 948, రూఖియా అంజూమ్ 925 మార్కులు సాధించి టౌన్ టాపర్ గా, సిఈసి విభాగంలో కిరణ్ కుమార్ 950 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంక్ లు సాధించడం సంతోషదాయకమన్నారు. కార్పొరేట్ కళాశాలలకు మించి స్పేస్ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఇందుకు నిదర్శనం నేడు వెలువడిన ఫలితాలే అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువుల్లో ఇంకా మంచి ర్యాంక్ లు సాధించాలని ఆకాంక్షించారు. మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 13, ఏప్రిల్ 2024

ఈ ఎన్నికల్లో కూటమికి తగిన గుణపాఠం చెప్పాలి

విశాలాంధ్ర-గోరంట్ల: త్వరలో జరగనున్న ఎన్నికలలో కూటమికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని, మహిళా పక్షపాతి అన్ని వర్గాలకు సమచిత న్యాయం కలిగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని మంత్రి ఉష శ్రీ చరణ్ కోరారు, ఈ సందర్భంగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ నియోజక వర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషా శ్రీచరణ్ మండలంలోని డి.గంగంపల్లి, గంగంపల్లి తాండా, గోపిదేవరపల్లి, దాసిరెడ్డిపల్లి తాండా, గంగపల్లి, కోడ్రెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటిం చారు. మంత్రి పల్లెల్లోకి రాగానే వైసీపీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలివస్తూ పూలమాలలతో సత్కారం చేసి జై జగన్ జై ఉషమ్మ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మంత్రి ఉషా శ్రీచరణ్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న ఎన్ని కల్లో కూటమికి తగిన గుణపాఠం చెప్పాలని, ప్రతీ ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా, అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్న జగనన్నతోనే సాధ్యమవు తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు యధావిధిగా అన్ని వర్గాల ప్రజలకు అందించడానికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మళ్లీ అధికారం లోకి రావాల్సిన అవసరం ఉందని ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆమె కోరారు, అదేవిధంగా మల సముద్రం మరియు గౌని వారిపల్లి పంచాయతీలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్య క్రమంలో సర్పంచ్ వెంకటకృష్ణారెడ్డి, ఎంపీటీసీ వెంకట రంగారెడ్డి, శంకర్ రెడ్డి ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, సిరగం బయపరెడ్డి, మధుసూదన్ రెడ్డి, కేశవరెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సర్సింపల్లి వెంకట శివారెడ్డి, హరినాథ్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, సర్పంచ్ సరోజనాగే నాయక్ ,ఉత్తమ రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, దివాకర్ రెడ్డి,రంగారెడ్డి, అధ్యక్షులు గంపల వెంకటరమణారెడ్డి, జెడ్పిటిసి పాలే జయరాం నాయక్, రాజగోపాల్, లక్ష్మిరెడ్డి, మెడికల్ స్టోర్ చలపతి,సాయి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, పద్మనాభరెడ్డి, సర్పంచ్ ప్రభావతి,ఆది, ఎంపీటీసీ సుకన్య విజయసింహారెడ్డి, మల్లికార్జునరెడ్డి తో పాటు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పంచమ జ్యోతుల ఉత్సవం

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలో ని పాత ఊరులో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి పంచమ జ్యోతుల ఉత్సవం శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం చౌడేశ్వరి అమ్మవారినీ దర్శించుకోవడం కోసం ఉమ్మడి అనంతపురం జిల్లా నుండే కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తాదులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ పెద్దలు డిసి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు తెల్లవారుజాము మూడు గంటల సమయం నుండి పంచమ జ్యోతులు ప్రారంభించి గ్రామ పురవీధులలో భజన కార్యక్రమంతో పంచమ జ్యాతులు తిరిగాయి. అమ్మవారిని దర్శించుకోవడానికి మంత్రి ఉషశ్రీ చరణ్, అదేవిధంగా టిడిపి పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి సవిత పాల్గొన్నారు. తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకోవడం మహాభాగ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డిసి ఈశ్వరయ్య,డిసి నారాయణస్వామి,డిసి వెంకటేష్,ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం,జెడ్పిటిసి అశోక్,ఉప సర్పంచ్ వేణు, భక్తాదులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుమారుడు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల పరిధిలోని ముదిగుబ్బ గ్రామానికి చెందిన ప్రజాశక్తి జర్నలిస్టు ఉరవకొండ సిద్దయ్య కుమారుడు, ఉరవకొండ కాజీమ్ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంపీసీ నందు 826 మార్కులు సాధించి ప్రతిభ చాటారు ఉరవకొండ కాజీమ్ ముదిగుబ్బ ఎస్డిఆర్ఆర్ కళాశాలలో ఎంపీసీ నందు 826 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచాడు. ఈ సందర్భంగా విద్యార్థికి కళాశాల అధ్యాపక బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు లోని పెద్దమ్మ ఆలయంలో పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి సతీమణి అపర్ణ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ, వీరు ఆలయంలో ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. అమ్మవారికి మొక్కుబడి తీర్చుకోవడానికి నాలుగు రోడ్ల కూడలి నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు భారీ ర్యాలీతో ఆలయం వరకు వెళ్లారు. ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు పసుపు కుంకుమ వడిబియ్యం సమర్పించారు. అక్కడ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నీ ప్రజలు గెలిపించాలని అలాగే ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. అలాగే ఎంపీగా తనను ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, జడ్పిటిసి గంగాదేవి, మాజీ జడ్పిటిసి మహాలక్ష్మి, వైసీపీ నాయకులు దాల్మిల్ సూరి ,వాల్మీకి శంకర్, శ్యాంసుందర్ రెడ్డి, నాగభూషణ, అంగడి సత్తి, శంకర, వెంకట్రాముడు, రఘునాథ రెడ్డి, కృష్ణమూర్తి, కేశవ, సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ : గోనుగుంట్ల సూర్య నారాయణ అనుచరులు శు క్రవారం ముదిగుబ్బ మండలం నాగుల గుబ్బల నక్కలపల్లి మర్తాడు దామనపల్లి గ్రామాలలో ప్రతి గడపగడపకు వెళ్లి ధర్మవరం నియోజకవర్గం లో మన గ్రామాలను అభివృద్ధి చేసిన గోనుగుంట్ల సూర్యనారాయణ కు మీ మద్దతు తెలియజేయాలని, వచ్చే ఎన్నికలలో ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గోనుగుంట్ల సూర్యనారాయణను గెలిపించాలని ఆయన అనుచరులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే గోనుగుంట్ల సూర్యనారాయణను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని వారు గ్రామాలలో ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కంట గాని నారాయణస్వామి, దేవేందర్ రెడ్డి,గణపర్తి లక్ష్మీనారాయణ, బాల భాస్కర్, జయకృష్ణ, రెడ్డప్ప, పిసిరేవు రామాంజి, దిలీప్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులో కమ్మ పాల్యానికి చెందిన మాజీ ఎంపీపీ చౌదరి సతీమణి నాగలక్ష్మిఅమ్మ వర్ధంతి వేడుకలను వారి కుటుంబ సభ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమె కుమారుడు డాక్టర్ పివి రాంప్రసాద్, ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలిలోనే పివిపి కాంప్లెక్స్ వద్ద 300 మంది పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమెకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పివి జయ ప్రకాష్, పివి ప్రభాకర్, మెడికల్ స్టోర్ సుబ్రహ్మణ్యం, శివ, కళ్యాణ్, సోహెల్, రామచంద్ర, కేశవ రెడ్డి, పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో అక్షయ్ సాగర్ ఉత్తమ ప్రతిభ

విశాలాంధ్ర-రాప్తాడు: ఏపీ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాప్తాడుకు చెందిన బుడగల అక్షయ్ సాగర్ ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. అన్నమయ్య జిల్లాలోని కేవీ పల్లి మండలం గ్యారంపల్లి రెసిడెన్షియల్ ప్రభుత్వ జూనియర్ (ఏపీఆర్జేసీ) కళాశాలలో ఇంటర్ ఎంపీసీలో 954 మార్కులు సాధించాడు. చదువుతో పాటు సాఫ్ట్బాల్ క్రీడల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తున్నాడు. తండ్రి బుడగల శ్రీనివాసులు విశాలాంధ్ర రాప్తాడు విలేఖరిగా పని చేస్తుండగా తల్లి ఉమాదేవి ఇంటివద్ద టైలరింగ్ చేస్తుంది. పేదింటి బిడ్డ ప్రభుత్వ కళాశాలలో చదువుతూ మంచి మార్కులు తెచ్చుకోవడంపై పలువురు అభినందనలు తెలిపారు.

విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

విశాలాంధ్ర-గోరంట్ల: విజన్ ఉన్న నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అని పరిశ్రమలు రావాలంటే అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సి ఉందని ప్రజలు భవిష్యత్తును ఆలోచించి ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని పెనుకొండ నియోజ కవర్గం బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ గోరంట్ల పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ముమ్మర ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని, ఎన్నో పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లాయని, కేవలం దౌర్జన్యాలు, అక్రమాలు, అక్రమ కేసులతో గడిపారని, అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని తెలుగుదేశం పార్టీలో గత టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి నేటికీ చెక్కుచెదరలేదని ప్రతి ఒక్కరూ అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప, మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి,పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ విద్యా ధరణి ,యువ శేఖర్, రాజారెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి వెంకటరెడ్డి, నీలకంఠారెడ్డి, విజయ్ శేఖర్, బెల్లాల చెరువు చంద్ర, గట్టు చంద్రశేఖర్ రెడ్డి, హేమ సుందర్ రెడ్డి, ఉమా శంకర్, హరి, కమలాకర్, అచ్యుత్ చౌదరి, పాలసముద్రం కట్టుబడి ఆంజనేయులు, మూర్తి, జయరామ్, శ్రీనివాసులు,నరేంద్ర రాయల్, బొబ్బిలి రామ్మోహన్, పచ్చ అశోక్, నరసింహులు, బాష, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంచమ జ్యోతుల ఉత్సవం

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలో ని పాత ఊరులో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి పంచమ జ్యోతుల ఉత్సవం శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం చౌడేశ్వరి అమ్మవారినీ దర్శించుకోవడం కోసం ఉమ్మడి అనంతపురం జిల్లా నుండే కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తాదులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ పెద్దలు డిసి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు తెల్లవారుజాము మూడు గంటల సమయం నుండి పంచమ జ్యోతులు ప్రారంభించి గ్రామ పురవీధులలో భజన కార్యక్రమంతో పంచమ జ్యాతులు తిరిగాయి. అమ్మవారిని దర్శించుకోవడానికి మంత్రి ఉషశ్రీ చరణ్, అదేవిధంగా టిడిపి పెనుకొండ నియోజక వర్గ అభ్యర్థి సవిత పాల్గొన్నారు. తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకోవడం మహా భాగ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు డిసి ఈశ్వరయ్య,డిసి నారాయణస్వామి,డిసి వెంకటేష్, ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం,జెడ్పిటిసి అశోక్, ఉప సర్పంచ్ వేణు, భక్తాదులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వడదెబ్బపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: వడదెబ్బపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం వడగాలులు (హీట్ వేవ్), వేసవి యాక్షన్ ప్రణాళిక, నీటి సరఫరా, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వడదెబ్బ నేపథ్యంలో ఏం చేయాలి, ఏం చేయరాదు అనే ఐఈసి మెటీరియల్ పై అవగాహన కల్పించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అందించిన జాగ్రత్తలను అన్ని పాఠశాలలు, హాస్టల్స్ లో, విద్యాసంస్థల్లో, అంగన్వాడి కేంద్రాల్లో అతికించాలని, ఆస్పత్రులు, సిహెచ్సీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. 108, 104 వాహనాల్లో కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలని, వడదెబ్బపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 11 ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉండగా, అంగన్వాడి కేంద్రాల్లో కుండలను ఏర్పాటు చేయాలని, పిల్లలకు నీరు ఇచ్చి పంపించేలా తల్లిదండ్రులకు తెలిపాలన్నారు. డిపిఎం వర్ష, ఎండ సూచనలపై ప్రతిరోజూ స్టడీ చేయాలన్నారు. పని ప్రదేశాల్లో, షెల్టర్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలలో ఏం చేయాలి, ఏం చేయకూడదు అనే దానిపై హోర్డింగ్స్, పోస్టర్లు ఏర్పాటు చేయాలని, కలెక్టరేట్లో కూడా ఒక హోర్డింగ్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో మంచినీటికి ఎలాంటి ఇబ్బంది ఉండరాదని, నీటి నిల్వలపై నిత్యం మానిటర్ చేయాలన్నారు. జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, మున్సిపల్ ఆర్డీ పీవీఎస్ఎన్ మూర్తి, డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, ఎస్డిసి ఆనంద్, డీఎంహెచ్వో డా.ఈబి.దేవి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఏపీఎస్పీడీసీఎల్ ఎడి వివేకానంద స్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తేజ జూనియర్ కళాశాల ప్రభంజనం

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: జూనియర్ కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరంలోనే తేజ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ బైపిసి గ్రూప్లలో టాప్ ర్యాంకులు కైవసం చేసుకుని తేజ విద్యాసంస్థల స్టామినా చాటారు. స్థానిక తేజ జూనియర్ కళాశాలలో శుక్రవారం అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం తేజేశ్వర్ రెడ్డి, ఉమా దేవి, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించింది. ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. బైపిసి విభాగంలో రమ్యశ్రీ 436తో 99 శాతం మొదటి స్థానం సాధించింది. ఫాతిమా సుమయ్య 435, మానస 435 మార్కులతో ర్యాంక్ లు సాధించారు. ఎంపీసీ విభాగంలో శృతి 464 మార్పులతో మొదటి స్థానంలో నిలవగా, హాసిని 462, నవనీత్ కృష్ణ 462 మార్కులతో ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి, చైర్పర్సన్ ఉమాదేవి, సీఈఓ అనిల్ కుమార్, డీన్ వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ లు సాయి చైతన్య ,నేత్ర వాణి, లు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. తమ పిల్లలు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యాసంస్థల అధ్యాపక బృందాన్ని యాజమాన్య కృషిని కొనియాడారు.

ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ నందు సర్వేనెంబర్ 668 లో ప్రభుత్వ స్థలం ఉంది ఆ స్థలమునందు కొంతమంది ఆక్రమించుకొని పునాదులు తవ్వుకొని ఇల్లు నిర్మించుకుంటున్నారు కానీ, ప్రభుత్వ అధికారుల అనుమతి కానీ రెవెన్యూ అధికారుల అనుమతి కానీ లేకుండా ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు పునాదులు తవ్వుకొని ఇల్లు నిర్మించుకుంటుండగా విశాలాంధ్ర దినపత్రికలో వచ్చిన వార్తల ఆధారంగా శు క్రవారం పెనుకొండ తాహసిల్దార్ ఉదయ శంకర్ రాజు మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ సీఐ యుగంధర్ పోలీస్ సిబ్బంది ప్రభుత్వ స్థలంలోకి వెళ్లి అనుమతి లేకుండా నిర్మించినటువంటి ఇళ్లను పునాదులను నేలమట్టం చేశారు తాసిల్దార్ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ స్థలంలో ఆక్రమించుకున్న అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రవేశం చేయడం చట్టరీత్య నేరమని వారికి ఎన్నిసార్లు తెలియచేసిన అక్రమంగా ప్రవేశించి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇల్లు నిర్మించుకోవడం నేరమని తెలిపిన వారు పట్టించుకోకున్నందున రెవెన్యూ అధికారులే చొరవ తీసుకొని ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకుంటున్నామని ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలలో ఆక్రమించుకుంటే నేరమని ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలని ఆయన తెలిపారు.

టీడీపీవీడి వైసీపీలో చేరిక..

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మేజర్ పంచాయతీలో టిడిపిని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరికల పరంపర కొనసాగుతోంది. రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధికి కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి ఆయనను రెండవసారి ముఖ్యమంత్రి చేయడానికి సేవాదళ్ జోనల్ ఇంచార్జి దీకే బాబు ఆధ్వర్యంలో మేము పార్టీలో చేరుతున్నామని తలుపుల మేజర్ పంచాయతీకి చెందిన షేక్షా వలీ, మైనుద్దిన్, మాలిక్ భాష, మహబూబ్ భాష, సైఫుద్దిన్, ఖలీల్ బాష, బాబా ఫకృద్దీన్, షార్ఫుద్దిన్ తదితరులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో వారికి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్, కదిరి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డిలు కండువా వేసి పార్టీలకు సాదరంగా ఆహ్వానించారు. స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల విస్తృత ప్రచారము

విశాలాంధ్ర-సోమందేపల్లి : పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం జూలకుంట, ఈదులబలాపురం పంచాయతీ, నందు శుక్రవారం తెదేపా నాయకులు ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించి బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల గురించి తెలియచేస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మని, ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమం చేస్తున్న పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ భర్త వెంకటేశ్వర రావు ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని, టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల వల్ల మహిళలకు చాలా మేలు జరుగుతుందని, యువతకు చంద్రబాబు ఎన్నో ఉపాధి అవకాశాలు మన ప్రాంతంలో కల్పించుటకు కృషి చేశారని ప్రైవేట్ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు ప్రత్యక్షంగాను పరోక్షంగానూ కల్పించారన్నారు. సోమందేపల్లి మండల తెలుగుదేశం జనసేన, బీజేపీ పార్టీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామాలయం జీర్ణోద్ధరణకు రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని కొటిపి గ్రామంలో, ఏంతో పేరున్న రామాలయం పూర్వంనుండి గ్రామస్తుల పూజలందుకొంటూవుంది. ఇక్కడి రాముణ్ణి కొలిస్తే భక్తుల యొక్క నమ్మకాలు నెరవేరుతాయని ప్రతీతి. కాలక్రమేణా శిథిల మగుచున్న దేవాలయానికి పూర్వ వైభవం తేవడానికి గ్రామస్థులు, భక్తులు విషయాన్ని అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రవాణిజ్యవిభాగం ఉపాధ్యక్షులు అరుణాచలరెడ్డి, భాగ్యమ్మల దృష్టికి తీసికొని పోగా, వారు వెంటనే స్పందించి దేవాలయాన్ని పునరుద్ధించడానికి ఉపకరిస్తాయని, రామాలయం పునరుద్ధరణకు లక్ష రూపాయలు అందజేశారు. అరుణాచలరెడ్డి, భాగ్యమ్మల ఔదార్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

ద్విచక్ర వాహనం ఢీ.. వృద్ధుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-గోరంట్ల: రోడ్డుపై నడుచుకుని వెళ్తున్న వృద్ధుడిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వృద్ధుడికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమంగా మారిన సంఘటన గోరంట్ల మండలంలోని మల్లాపల్లి వద్ద చోటు చేసుకుంది, వృద్ధుడి బంధువులు తెలిపిన వివరాల మేరకు మండలం లోని మల్లాపల్లి గ్రామానికి చెందిన చిన్నప్ప (70) వెళుతుండగా పుట్టపర్తి గ్రామానికి చెందిన హరి, అనిల్ కుమార్ ఢీకొనడంతో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో బెంగళూరుకు తరలించినట్లు తెలిపారు.

కేంద్ర సాయుధ బలగాలు, పోలిసులు కవాతు

విశాలాంధ్ర-అమడగూరు: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అమడగూరు మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు కవాతు నిర్వహించారు. జరగబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నల్లమాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లను చైతన్యవంతులను చేస్తూ ఓటర్లందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ప్రజలకు తెలియజేస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యంగా ప్రజలకు ఉన్న భయందోళనలు పోగొట్టి రాజ్యాంగం ద్వారా సహక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే ధ్యేయంగా పోలీసులు ఫ్లాగ్ మార్చింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, ఓ డి సి పోలీస్, నల్లమాడ పోలీస్, సిబ్బంది పాల్గొన్నారు.

గోరంట్ల పంచాయతీలో ఎలాంటి అక్రమాలు జరగలేదు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల గ్రామపంచాయతీలో 4 కోట్ల గోల్ మాల్ జరిగిందని, సర్పంచ్ సరోజా బర్త నాగే నాయక్ పై చేసిన ఆరోపణలు అవాస్తవమని ఉప సర్పంచ్ రాజారెడ్డి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు, ఈ సందర్భంగా శు క్రవారం గోరంట్ల పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో భాగంగా మంత్రి ఉషశ్రీ చరణ్ రెండు రోజులుగా జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో ఆరా తీసి ఇరువురిని పార్టీ కోసం జగనన్న కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచనలు చేశారు, వర్గ విభేదాలు తావు లేకుండా గోరంట్ల మండలంలో ప్రతి ఒక్కరు నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ,కలసికట్టుగా ఉండాలని సూచనలు చేశారు, దీంతో రెండు రోజులుగా జరుగుతున్న ఉపసర్పంచ్ రాజారెడ్డి వీధిలైట్ వేయలేదని పంచాయతీ కార్మికుడిని దుర్భాషలాడారని ఆడియో గ్రూపులలో వైరల్ కావడంతో కొంత సమస్యగా మారి చివరకు దానికి మంత్రి చొరవతో సద్దుమణిగింది, ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రాజారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం మరియు ఇతర పార్టీ నాయకులు నన్ను రెచ్చగొట్టడం జరిగిందని నాగే నాయక్ ప్రోత్సలంతోనే వీడియో వైరల్ అయిందని, దీంతో తనకు బాధ కలిగి లేనిది ఉన్నట్లుగా నాలుగు కోట్ల అవినీతి జరిగిందని విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిన మాట వాస్తవమేనని, గోరంట గ్రామపంచాయతీలో ఎలాంటి అక్రమాలు జరగలేదని తెలిపారు, న్యాయబద్ధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కొంతమంది చెప్పడం వల్లనే కొంత ఆవేశంతో చెప్పడం జరిగిందని పంచాయతీలు అక్రమాలు జరిగిన మాట అవాస్తవమన్నారు. గోరంట్ల పంచాయతీలో శరవేగంగా అభివృద్ధి పనులు సర్పంచ్ సరోజ భర్త నాగే నాయక్ గోరంట్ల గ్రామపంచాయతీలో అక్రమాలు జరిగాయని చేసినా ఆరోపణలకు తావు లేకుండా గోరంట్ల పంచాయతీలో అభివృద్ధి పనులు బోర్డు నిర్ణయంతోని శరవేగంగా జరుగుతున్నాయని, ఎవరు ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని మంత్రి ఎదుట జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు,

సద్దుమనిగిన గ్రామ పంచాయితీ కార్మికుల ఆందోళన

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల గ్రామపంచాయతీలొ కార్మికుడు వినోద్ను దురుసుగా మాట్లాడిన ఉపసర్పంచ్ రాజారెడ్డి ఆడియో సోషల్ మీడియా హల్చల్ చేసిన విషయం అందరికీ తెలిసినదే ఈ క్రమంలో కార్మికులకు ఉప సర్పంచ్ రాజారెడ్డి క్షమాపణ చెప్పాలనిగత మూడు రోజుల నుండి ఆందోళన జరుగుతుంది ఈ సందర్భంగా రాజారెడ్డి గారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగింది, కార్మికులు డిమాండ్ మేరకు సిఐటియు జోక్యం చేసుకొని పోరాటం నడుపుతున్నది ఇలాంటి సంఘటన మరల పునరావృత్తం కాకుండా కార్మికులకుసీఐటీయూ అండగా నిలబడింది. ఈ సందర్భంగా తెలుసుకొని ఉపసర్పంచ్ రాజారెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి కార్మికులకు క్షేమంతో పాటు పంచాయతీ ప్రజలు దృష్టిలో పెట్టుకొని జరిగిన సంఘటనకు కార్మికుల దగ్గరకు వచ్చి పంచాయతీ కార్యదర్శిబాబు రావు సమక్షంలో కార్మికులకు క్షమాపణ చెప్పి కలిసి పని చేసుకుందామని మనమంతా ఒక కుటుంబ సభ్యులుగా ఉందామని కార్మికులకు తెలిపారు. దీంతో కార్మికులు సంతృప్తిపై చెంది రేపటినుండి విధులకు హాజరవుతున్నామని కార్యదర్శి బాబురావుకి కార్మికులుతెలిపారు. ఈ విషయంపై సహకరించిన గ్రామ ప్రజలుకు ధన్యవాదాలు తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా కోశాధికారి సాంబ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి పెద్దన్న సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు పైపల్లి గంగాధర్, రామచంద్ర ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మూర్తి ,ఈశ్వరయ్య, గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రచార సభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ సభలను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయుకులు శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మాజీ ఏపీపీసీసీ అధ్యక్షుడు ప్రస్తుత సిడబ్ల్యూసి సభ్యుడు డాక్టర్.నీలకంఠాపురం రఘువీరారెడ్డి గారు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని కావున మండలంలోని ఎం.రాయపురం హులికుంట అవినకుంట వన్నార్లహళ్లి తదితర పంచాయతీ గ్రామాల్లో జరిగే కార్యక్రమాన్ని గ్రామ సభలను దిగ్విజయంగా పూర్తి చేయాలని పార్టీ నాయకులను కోరారు.